జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 31 | జనవరి | 2026 ◆ పేజీలు : 7



6 లో..

# 1,215 నామినేషన్లు..

కొత్తగూడెం - 750 | ఇల్లందు -319 | అశ్వరావుపేట - 146

- ఒక కార్పొరేషన్, రెండు మున్సిపాలిటిలలో 1215 నామినేషన్లు
- కొత్తగూడెం కార్పొరేషన్ లో 750
- ఇల్లందు 319, అశ్వరావుపేటలో 146
- పొత్తుల లెక్కలు తేలకపోవడంతో పెరిగిన సంఖ్య
- నేడు దరఖాస్తుల పరిశీలన
- జనవరి 3 ఉపసంహారణకు చివరి తేదీ
- నామినేషన్ల తర్వాత బుజ్జగింపులు ముమ్మరం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ శుక్రవారంతో పూర్తయ్యింది. జిల్లా పరిధిలో జరుగుతున్న ఒక మున్సిపల్ కార్పొరేషన్, రెండు మున్సిపాలిటీలకు గాను మొత్తం 1,215 నామినేషన్లు దాఖలయ్యాయి. కాంగ్రెస్ - సిపిఐ పొత్తుల లెక్కలు తేలకపోవడంతో నామినేషన్ల సంఖ్య ఎక్కువగా పెరిగింది. మూడు రోజుల పాటు కొనసాగిన నామినేషన్ దశ ముగియడంతో ఎన్నికల ప్రక్రియ ఇప్పుడు కీలకమైన పరిశీలన ఉపసంహరణ దశలోకి ప్రవేశించింది. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం జనవరి 28 నుంచి 30 వరకు నామినేషన్ దాఖలు ప్రక్రియ కొనసాగింది. ఈ మూడు రోజుల వ్యవధిలో రాజకీయ పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పత్రాలు సమర్పించారు. జనవరి 30 సాయంత్రంతో నామినేషన్ల స్వీకరణ ముగియగా, చివరి రోజున నామినేషన్ కేంద్రాల వద్ద అభ్యర్థులు, పార్టీ శ్రేణులతో భారీ రద్దీ నెలకొంది.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి




## డివిజన్‌కు డజన్నర ..

2 లో..

# నామినేషన్ల హిట్

- కొత్తగూడెం 60 డివిజన్లకు గాను 750 నామినేషన్లు..
- డివిజన్ కు సగటున డజన్నర
- ఇల్లందు 24 వార్డులకు 319.. ప్రతి వార్డుకి సగటున 13
- కాంగ్రెస్ - సీపీఐ పొత్తు స్పష్టత లేక నామినేషన్ల వరద
- స్థానిక సమస్యలతో స్వతంత్రుల భారీ ఎంట్రీ

జిల్లాలోని కొత్తగూడెం కార్పోరేషన్, ఇల్లందు మున్సిపల్ ఎన్నికల నామినేషన్ దశలోనే రాజకీయ వేడి తారస్థాయికి చేరింది. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు గాను సుమారు 750 నామినేషన్లు దాఖలవ్వడంతో, ఒక్కో డివిజన్ కు సగటున 12 - 13 మంది అభ్యర్థులు బరిలో నిలిచిన పరిస్థితి ఏర్పడింది. అంటే ఖచ్చితంగా చెప్పాలంటే డివిజన్ కు 'డజన్నర అన్నమాట. ఈ చొప్పన పోటీదారులు ఉండటం కొత్తగూడెం రాజకీయ చరిత్రలోనే అరుదైన పరిణామంగా మారింది. ఇదే పరిస్థితి ఇల్లందు మున్సిపాలిటీ లోనూ కనిపిస్తోంది. ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 24 కౌన్సిలర్ వార్డులకు గాను మొత్తం 319 నామినేషన్లు దాఖలవ్వగా, ఇక్కడ కూడా ఒక్కో వార్డుకు సగటున 13 మందికి పైగా అభ్యర్థులు పోటీకి దిగినట్టయ్యింది.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

## సమ్మక్క-సారలమ్మలను దర్శించుకున్న జిల్లా ఎస్పీ

**ఇల్లందు, జనవరి 30, ప్రజాజ్యోతి:** సమ్మక్క–సారలమ్మ జాతర సందర్భంగా జిల్లాలో ప్రసిద్ధిగాంచిన ఇల్లందు మండలంలోని బొజ్జాయిగూడెం సమ్మక్క–సారలమ్మ గద్దెలను శుక్రవారం జిల్లా ఎస్పీ బి. రోహిత్ రాజు దర్శించుకున్నారు. గద్దెల దర్శనార్థం విచ్చేసే భక్తులకు

మిగతా 2 లో...






2 లో...

## నలుగురు మావోయిస్టుల లొంగుబాటు

– లొంగిపోయిన వారిలో ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులు
– లొంగిపోయిన మావోయిస్టులపై ఎనిమిది లక్షలు రివార్డ్
– ఆయుధాలు ,మందుగుండు సామాను స్వాధీనం

## భద్రత వారోత్సవాలు ఓ వైపు.. బరితెగించి తోలకాలు మరో వైపు..!

- సప్పడు చేస్తలేరంటే... సమ్మతమేనా..?
- గాలిలో దీపాల్లా డ్రైవర్ల ప్రాణాలు..!

2 లో...



# డివిజన్ కు డజన్నర .. నామినేషన్ల హీట్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, జనవరి 30, ప్రజాజ్యోతి:** జిల్లాలోని కొత్తగూడెం కార్పొరేషన్, ఇల్లందు మున్సిపల్ ఎన్నికల నామినేషన్ దశలోనే రాజకీయ వేడి తారస్థాయికి చేరింది. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్లకు గాను సుమారు 750 నామినేషన్లు దాఖలవ్వడంతో, ఒక్కో డివిజన్ కు సగటున 12 – 13 మంది అభ్యర్థులు బరిలో నిలిచిన పరిస్థితి ఏర్పడింది. అంటే ఖచ్చితంగా చెప్పాలంటే డివిజన్ కు 'డజన్నర అన్న మాట. ఈ చొప్పున పోటీదారులు ఉండటం కొత్తగూడెం రాజకీయ చరిత్రలోనే అరుదైన పరిణామంగా మారింది. ఇదే పరిస్థితి ఇల్లందు మున్సిపాలిటీలోనూ కనిపిస్తోంది. ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 24 కౌన్సిలర్ వార్డులకు గాను మొత్తం 319 నామినేషన్లు దాఖలవ్వగా, ఇక్కడ కూడా ఒక్కో వార్డుకు సగటున 13 మందికి పైగా అభ్యర్థులు పోటీకి దిగినట్టయ్యింది. కార్పొరేషన్ మాత్రమే కాకుండా మున్సిపాలిటీ స్థాయిలోనూ నామినేషన్ల సంఖ్య ఈ స్థాయిలో ఉండటం జిల్లాలో ఎన్నికల పోరు ఎంత తీవ్రంగా ఉండబోతుందో చెప్పేస్తోంది. అయితే ఈ భారీ సంఖ్యకు ప్రధాన కారణాల్లో ఒకటిగా కొత్తగూడెం కేంద్రంగా బలంగా ఉన్న కాంగ్రెస్ – సీపీఐ పొత్తు అంశం నిలిచింది. ఈ రెండు పార్టీల మధ్య పొత్తు కుదరబోతోందన్న ప్రచారం ముందే జోరుగా సాగడంతో, ఎవరు ఏ పార్టీ తరపున బరిలో ఉండాలన్న స్పష్టత లేక కొందరు అభ్యర్థులు నేరుగానే నామినేషన్లు దాఖలు చేశారు. ఇప్పటివరకు అధికారికంగా పొత్తు ఖరారు కాకపోవడంతో, రెండు పార్టీలకు చెందిన అభ్యర్థులే ప్రత్యక్షంగా పోటీలోకి దిగడం నామినేషన్ల సంఖ్య పెరగడానికి కారణమైంది. దీనితో పాటు స్థానిక సమస్యలపై పోరాటానికి సిద్ధమైన స్వతంత్ర అభ్యర్థులు కూడా పెద్ద సంఖ్యలో బరిలోకి రావడం విశేషంగా మారింది. తాగునీరు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, రహదారులు, వీధి దీపాలు వంటి మౌలిక సమస్యలనే తమ అజెండాగా పెట్టుకుని స్వతంత్రులు నామినేషన్లు దాఖలు చేసినట్టు తెలుస్తోంది. పార్టీలపై అసంతృప్తి ఉన్న డివిజన్లలో స్వతంత్రుల ప్రవేశం పోటీని మరింత ఉద్ధృతం చేసినట్టు రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇదిలావుండగా నామినేషన్ ప్రక్రియ ముగియడంతో ఇప్పుడు అసలు రాజకీయ కదలికలు పరిశీలన – ఉపసంహరణ దశలో కనిపించనున్నాయి. పొత్తులు ఖరారైతే అదనంగా బరిలో ఉన్న అభ్యర్థులను విత్ డ్రా చేయించాల్సిన పరిస్థితి రావడంతో, బుజ్జగింపులు, రాజీలు, ఒప్పందాలు ముమ్మరంగా సాగనున్నాయని సమాచారం. ఒక్కో డివిజన్, వార్డులో డజన్ నర అభ్యర్థులు ఉండటంతో చివరకు బరిలో నిలిచే తుది సంఖ్య గణనీయంగా తగ్గే అవకాశం ఉన్నప్పటికీ, ఎవరి నామినేషన్ కొనసాగించాలి, ఎవరి దాన్ని ఉపసంహరించాలి అన్న నిర్ణయం పార్టీ నాయకత్వాలకు పెద్ద సవాలుగా మారనుంది. మొత్తంగా, కొత్తగూడెం కార్పొరేషన్ తో పాటు ఇల్లందు మున్సిపాలిటీలోనూ నామినేషన్ దశలోనే ఈ స్థాయిలో పోటీ నెలకొనడం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈసారి మున్సిపల్ ఎన్నికలు ఎంత ఉత్కంఠభరితంగా సాగబోతున్నాయో స్పష్టంగా చెబుతోంది. ఇప్పుడు అందరి దృష్టి పరిశీలన, ఉపసంహరణ అనంతరం రూపుదిద్దుకునే అసలు రాజకీయ పోరుపైనే కేంద్రీకృతమైంది.

## సమ్మక్క-సారలమ్మలను దర్శించుకున్న జిల్లా ఎస్పీ



(మొదటి పేజీ తరువాయి...)

ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాటు చేసిన బందోబస్తును పరిశీలించారు. అక్కడ విధులలో ఉన్న అధికారులు, సిబ్బందికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బాధ్యతగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి వెంకన్నబాబు, సీఐ తాటిపాముల సురేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక స్టాక్ పాయింట్ సీజ్

- -సర్పంచ్ సమాచారంతో స్పందించిన రెవెన్యూశాఖ



**బూర్గంపహాడ్, జనవరి 30 (ప్రజా జ్యోతి ):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక తాళ్లగొమ్మూరు గోదావరి ఒడ్డు సమీపంలో ఇసుక అక్రమారులు నిల్వచేసిన ఇసుక స్టాక్ పాయింట్ ను తహశీల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. గోదావరి ఒడ్డున తాళ్లగొమ్మూరు ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా చేస్తున్న వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా స్టాక్ పాయింట్ ఏర్పాటు చేయడంతో సర్పంచ్ గుమ్మడి కృష్ణవేణి రెవెన్యూ అధికారులకు సమాచారం అందించారు. తహశీల్దార్ కేఆర్కే ప్రసాద్ స్పందించి రెవెన్యూ అధికారులను ఆదేశించడంతో ఆరి వీర్రాజు, జీపీవో ప్రసాద్, వెంకన్నలు సంఘటనా స్థలానికి చేరుకుని ఇసుక స్టాక్ పాయింట్ ను సీజ్ చేశారు. మహిళా సర్పంచ్ అయినప్పటికీ ధైర్యంగా ఇసుక అక్రమ రవాణాను అడ్డుకునేందుకు ఇలాంటి చర్యలు చేపట్టడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## భద్రత వారోత్సవాలు ఓ వైపు.. బరితెగించి తోలకాలు మరో వైపు..!

- - సప్పడు చేస్తలేరంటే... సమ్మతమేనా..?
- - గాలిలో దీపాల్లా డ్రైవర్ల ప్రాణాలు..!

**బూర్గంపహాడ్ జనవరి 30 (ప్రజా జ్యోతి ):** భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఓ వైపు రోడ్డు భద్రతా జాతీయ మాసోత్సవాలు నిర్వహిస్తూ.. ప్రజలంతా రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని సూచిస్తుంటే... మరోవైపు అదే భద్రాచలం నుండి నిత్యం పదుల సంఖ్యలో ఓవర్ లోడు ట్రాక్టర్లు రోడ్లపై పరుగులు తీస్తున్నాయి. వరుస కథనాలు వస్తున్నప్పటికి అధికారులు నామమాత్రపు చర్యలతో సరిపెడుతున్నారని.. పలువురు ఎద్దేవా చేస్తున్నారు. అధికారులు కట్టడి చేయాలి అనుకున్న ఓవర్ లోడు ట్రాక్టర్లను కట్టడి చేయలేకపోతున్నారా..? లేక అధికారులకు ఓవర్ లోడ్ సమ్మతమేనా..? అనే ప్రశ్నల సైతం ఉత్పన్నమవుతున్నాయి. ఏడాది కాలం మొత్తం ఓవర్ లోడ్ ట్రాక్టర్లు భద్రాచలం, బూర్గంపహాడ్ మండలాలలో భయానక రీతిలో నడుస్తుంటే అధికారులు మాత్రం ఏడాదికి ఒకనాడు తూతూ మంత్రంగా చలానాలు వేసి చేతులు దులుపుకుంటున్నారని స్థానికులు తీవ్రంగా మండిపడుతున్నారు.

### »» - గాలిలో దీపాల డ్రైవర్ల ప్రాణాలు..!

జామాయిలు, సుబాబులు కర్ర రవాణా చేసేందుకు వినియోగించే ట్రాక్టర్లకు పలువురు గుత్తేదారులు, ట్రాక్టర్ల ఓనర్లు మైనర్లు అయిన పిల్లలను, అనుభవం లేని డ్రైవర్లను వినియోగిస్తున్నారు అంటూ స్థానికులు పేర్కొంటున్నారు. అయితే వచ్చిరాని తోలకాలతో ఓవర్ లోడ్లు వేసుకొని రోడ్లపైకి ఎక్కితే రోడ్డు ప్రమాదం సంభవించే అవకాశాలు అధిక శాతం ఉంటాయి. ఈ విషయం అధికారులకు తెలియంది కాదు.. అయినప్పటికీ ఓవర్ లోడ్ ట్రాక్టర్లు రోడ్లపై తిరుగుతున్నాయంటే అధికారుల తీరు ఆందోళన కలిగిస్తుందని పలువురు వాపోతున్నారు. బండిపై హెల్మెట్ పెట్టుకోకపోయినా.. బండిని ఏదైనా దుకాణం ముందు నిలిపి దుకాణంలోకి వెళ్లి వచ్చేసరికి ఫైన్లు వేసే అధికారులకు ఈ ఓవర్ లోడు ట్రాక్టర్ల వల్ల జరిగే ప్రమాదం ఎంత తీవ్రంగా ఉంటుందో తెలియదా..? అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మైనర్ల చేతికి స్టీరింగ్ ఇచ్చి.., మద్యం సేవించి నడిపే వారికి వాహనాన్ని ఇచ్చి.. ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఓవర్ లోడు తర్వాత ట్రాక్టర్ల వలన జరిగిన రోడ్డు ప్రమాదాలలో ఎంతోమంది మృత్యువాత చెందగా.. వారి కుటుంబాలు నేడు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు పేర్కొంటున్నారు. డ్రైవర్ల కుటుంబాలే ఆగం అవుతన్నాయి గానీ.. గుత్తేదారులు, ట్రాక్టర్ల ఓనర్లు డ్రైవర్ల నెత్తుటి చుక్కలతో జేబులు నింపుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ పాపన్నంత చూసి చూడనట్లు ఉన్న అధికారులు మరింత దారుణానికి ఒడిగడుతున్నారని ప్రయాణికులు మండిపడుతున్నారు. ఏది ఏమైనాప్పటికీ ఓవర్ లోడ్ ట్రాక్టర్ల వలన జరిగే రోడ్డు ప్రమాదాల గురించి సామాన్య ప్రజల కంటే అధికారులకు ఎక్కువ అవగాహన ఉంటుంది. అంతటి ప్రాణాపాయ పరిస్థితులను ప్రజలకు కల్పించకుండా ఉండేందుకే అధికారులకు ప్రభుత్వం జీతాలు చెల్లిస్తుంది. అయినప్పటికీ రోడ్ల పైన ఓవర్ లోడ్ ట్రాక్టర్లు తిరుగుతున్నాయి అంటే ముమ్మాటికి అధికారుల వైఫల్యం ఉందని చెప్పవచ్చు. ఇకనైనా ఓవర్ లోడు ట్రాక్టర్లను అధికారులు కట్టడి చేయాలని., ఉన్నతాధికారుల సైతం ఈ సమస్యపై దృష్టి సారించాలని స్థానికులు ముక్తకంఠంగా కోరుతున్నారు.

## నలుగురు మావోయిస్టుల లొంగుబాటు

- లొంగిపోయిన వారిలో ఇద్దరు మహిళలు, ఇద్దరు పురుషులు
- లొంగిపోయిన మావోయిస్టులపై ఎనిమిది లక్షలు రివార్డ్
- ఆయుధాలు ,మందుగుండు సామాను స్వాధీనం



**చర్ల, జనవరి 30:(ప్రజా జ్యోతి ):** ఛత్తీస్ గఢ్ లోని దక్షిణ బస్తర్ డివిజన్ లో "పూనా మార్గెం – పునరావాసం నుండి పునరుత్పత్తి" ఆపరేషన్ భారీ విజయాన్ని సాధించింది. 8లక్షల రివార్డుతో ఉన్న ఇద్దరు మహిళలు తో సహా నలుగురు మావోయిస్టు క్యాడర్లు సుక్మా జిల్లా పోలీసులు ఆంధ్రప్రదేశ్ లోని అల్లూరి సీతారామ రాజు జిల్లా పోలీసుల సంయుక్త ప్రయత్నాల ద్వారా శుక్రవారం లొంగిపోయారు.లొంగిపోయిన మావోయిస్టులలో గొల్లపల్లి ఎల్ ఓ ఎస్ కమాండర్ పార్టీ సభ్యులు ఉన్నారు. వారి వద్ద నుండి ఎస్ ఎల్ ఆర్ లు , ఇన్సాస్ , .303, .315 బోర్ రైఫిల్స్, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. బస్తర్ రేంజ్ ఇన్ స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ పి. సుందర్ రాజ్ (ఐపీఎస్), సుక్మా సూపరింటెండెంట్స్ ఆఫ్ పోలీస్ కిరణ్ చవాన్ (ఐపీఎస్), పంకజ్ మీనా (ఐపీఎస్), అదనపు సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రోహిత్ షా (ఐపీఎస్) 2ఐసీ కొంటా రేంజ్ సిఆర్ పిఎఫ్ అరవింద్ పి. ఆనంద్ సమక్షంలో లొంగుబాటు కార్యక్రమం జరిగింది.మావోయిస్టు సంస్థపై ఒత్తిడి భద్రతా చర్యల ప్రభావంతో కిష్టారాం, గొల్లపల్లి ప్రాంతాలలో కొత్త భద్రతా శిబిరాలను ఏర్పాటు చేయడం, మెరుగైన రోడ్డు కనెక్టివిటీ కొనసాగుతున్న నక్సల్ వ్యతిరేక కార్యకలాపాల కారణంగా మావోయిస్టు సంస్థ స్వేచ్ఛగా తిరగడం దాదాపు అసాధ్యమని పోలీసు అధికారులు తెలిపారు.గతంలో ఈ సంస్థ గ్రామస్తులను భయాందోళనలకు గురిచేసి వారిని తప్పు దారి పట్టించేది అని కానీ ఇప్పుడు ప్రభుత్వ అభివృద్ధి పథకాలు సంక్షేమ కార్యక్రమాలను నేరుగా పొందడం వల్ల ప్రజలకు విశ్వాసం బలపడింది అని అందుకే మావోయిస్టు సంస్థ చివరి దశకు చేరుకుంది అని అన్నారు . **లొంగిపోయిన మావోయిస్టులు , స్వాధీనం చేసుకున్న ఆయుధాలు:** సోధి జోగా (ఏ సి ఏం ) గోలపల్లి ఎల్ ఓ ఎస్ కమాండర్,5 లక్షల రివార్డ్ , ఎస్ ఎల్ ఆర్ రైఫిల్ – ఒకటి మందుగుండు సామగ్రి,10 రౌండ్లు, డాబర్ గంగా అకా మడ్కం గంగా ఒక లక్ష రివార్డ్ , ఇన్సాస్ రైఫిల్ – ఒకటి .మందుగుండు సామగ్రి 8 రౌండ్లు, సోధి రాజే ఒక లక్ష రివార్డ్ .303 రైఫిల్ – ఒకటి ,మందుగుండు సామగ్రి ఐదు రౌండ్లు,మద్వి బుధారి ఒక లక్ష రివార్డ్ 315 బోర్ రాయఫల్ – ఒకటి మందుగుండు సామగ్రి ఐదు రౌండ్లు ను స్వాధీనం చేసుకున్నారు .పైన పేర్కొన్న మావోయిస్టులందరూ మొత్తం 08 క్రిమినల్ కేసుల్లో నిందితులుగా ఉన్నారు అని వీటికి సంబంధించి దర్యాప్తు జరుగుతోంది అని అన్నారు .మిగిలిన మావోయిస్టు కార్యకర్తలు హింస మార్గాన్ని విడిచిపెట్టి పునరావాస పథకాన్ని ఉపయోగించడం ద్వారా కొత్త జీవితాన్ని ప్రారంభించాలని మేము విజ్ఞప్తి చేస్తున్నాము" అని పోలీసు సూపరింటెండెంట్ సుక్మా కిరణ్ చవాన్ (ఐపీఎస్) అన్నారు.బస్తర్ రేంజ్ ఐజీ పి. సుందర్ రాజ్ (ఐపీఎస్) మాట్లాడుతూ, "మావోయిస్ట్ సంస్థ ఇప్పుడు అంతరించిపోయే దశలో ఉంది అని హింస విధ్వంసాన్ని మాత్రమే తెస్తుంది అని 'పూనా మార్గెం' ప్రచారం అభివృద్ధి, భద్రత గౌరవానికి మార్గాన్ని తెరుస్తుంది అని మిగిలిన కార్యకర్తలు ఆయుధాలను వదులుకుని జనజీవన స్రవంతిలోకి తిరిగి రావాలి అని మీ సురక్షితమైన భవిష్యత్తు మా బాధ్యత" అని అన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ రాస్తారోకో



**చర్ల, జనవరి 30 (ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో శుక్రవారం బిఆ రఎస్ పార్టీ కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కేసీఆర్ కు సిట్ తప్పుడు కేసు పై నోటీసు ఇచ్చినందుకు చర్ల అంబేద్కర్ సెంటర్లో రాస్తారోకో నిర్వహించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి జ్ఞానం కల్పించా లని రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ కి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భగా బి ఆర్ ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడు అపర భగీరథుడు రైతుల ఆత్మబంధువు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో దేశంలోని మొదటి స్థానం నిలిపిన కెసిఆర్ పై తప్పుడు కేసులో సిట్ నోటీస్ ఇవ్వటం కార్యకర్తల్లోను ప్రజలలో ఉద్రేకాన్ని పెంచింది అని ప్రభుత్వం 6గ్యారం టీలు 420 హామీలను అమలు చేయ కుండా ప్రజా వ్యతిరేక పరిపాలన చేస్తూ మంత్రుల అవినీతి కుంభకోణా లను బిఆర్ఎస్ నాయకులు ప్రజల ముందు పెట్టి నందుకు బొగ్గు గనులు అవినీతిని కేటీఆర్ , హరీష్ రావు ప్రజల ముందుకి తీసుకొచ్చినందుకు దానిని పక్క ద్రోవ పట్టించేందుకు ప్రజలు దానిపై చర్చించకుండా ఉం డేందుకు పనికిరాని ఫోన్ టాపింగ్ కేసును బయటకి తీసుకొచ్చి కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావు ముఖ్య నాయ కుల పై కక్ష సాధింపు చర్యలు చేస్తు న్నారు అని బిఆర్ఎస్ పార్టీ కి ప్రజ లలో పెరుగుతున్న అభిమానాన్ని చూడలేక పంచాయతీ ఎన్నికల్లో 40 శాతం ఆర్ఎస్ పార్టీ సర్పంచులు గెల వడం వలన కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకో లేక పోతున్నారు అని అన్నారు . రేపు జరగబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలు ప్రభుత్వానికి ఓట్లు ద్వారా బుద్ధి చెప్పు తారని తప్పుడు కేసులు మాని ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కృషి చేయాలని లేకపోతే ప్రజా ఉద్యమం తప్పదని తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో సీని యర్ నాయకులు ఎస్ డి అజీజ్, దిన సర్పు భాస్కర్ రెడ్డి, తడికల బుల్ల బ్బాయి, గాదంశెట్టి కిషోర్, కుక్కేదుపు సాయి, యూత్ అధ్యక్షుడు అంబోజి సతీష్, బొజ్జ సాయి ప్రణయ్, ఉప సర్పంచులు సిద్ది కిరణ్ కుమార్, ఎర్ర రామదాసు,ఎస్ టి కార్యదర్శి కారం కన్నారావు, బట్ట కొమరయ్య, ఎస్ కె సాదిక్, పాశ గంటి సంతోష్, సాంబ శివరావు, వంకాయల వినోద్ కుమార్, వంశీ, మచ్చ సుధాకర్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్ పై సర్కారు కుట్ర

- సిట్ నోటీసుల జారీ పట్ల బీఆర్ఎస్ ధర్నా



**బూర్గంపహాడ్, జనవరి 30 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావుపై కాంగ్రెస్ సర్కార్ కుట్ర పూరి తంగా వ్యవహరిస్తుందని ఫోన్ ట్యాపింగ్ కేసు అంటూ సిట్ నోటీసులు జారీ చేయడం పట్ల బీఆర్ఎస్ నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం సారపాక ప్రధాన కూడలిలో పట్టణ కమిటీ అధ్యక్షుడు కొనకంచి శ్రీను ఆధ్వ ర్యంలో నాయకులు నిరసన, ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కేసీఆర్ పై సిట్ నోటీసులు జారీచేయడాన్ని రాజకీయ ప్రతీకార చర్యగా అభివర్ణించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలన చేతగాకనే ఫోన్ ట్యాపింగ్ డ్రామాలు ఆడుతుందని, తెలంగాణ తొలి ముఖ్య మంత్రి, స్వరాష్ట్ర సాధకుడు కేసీఆర్ కు సిట్ నోటీసులు పంపడం యావత్ తెలంగాణకే అవమానమన్నారు. ప్రజా ఉద్యమాలను నడిపించి స్వరాష్ట్ర ఆకాంక్షను నెరవేర్చిన మహనుబావుడు కేసీఆర్ ను కాంగ్రెస్ సర్కార్ సిట్ పేరుతో నోటీసులు ఇచ్చి అవమానించడం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణిం చారు. ఈ ఘటనపై మునిసిపల్ ఎన్నికల్లో ప్రజలే కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ సర్కార్ తప్పుడు చర్యలకు స్వస్తి చెప్పి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంపై దృష్టి సారిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి, వార్డుసభ్యులు తిరు పతి ఏసోబు, టౌన్ యూత్ అధ్యక్షులు సోము లక్ష్మీచైతన్యరెడ్డి, బీఆర్ఎస్ నా యకులు తుపాకుల రవికుమార్, బెజ్జంకి కనకాచారి, పంగి సురేష్, దాస రి మోహన్, చట్టు ఆంజనేయులు, నేతాజీ తదితరులు పాల్గొన్నారు.

# దయాళ్ సేవలు మరువలేనివి

- కలెక్టర్ జితేష్ వి పాటిల్



**పాల్వంచ జనవరి 30 ప్రజా జ్యోతి:** విద్యాశాఖలో స్కూల్ అసిస్టెంట్ గా ప్రస్థానం ప్రారంభించి ప్రధానోపా ధ్యాయులుగా మండల విద్యాశాఖ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తూనే దేశంలోనే మొట్టమొదటి గిరిజన బీఈడీ కళాశాల ప్రిన్సిపల్ గా వ్యవ హరించి తానే అభివృద్ధికి అహర్ని శలో కృషి చేసి కొత్తగూడెం మండల విద్యాశాఖ అధికారిగా గత ఆగస్టులో పదవి విరమణ పొందిన శ్రీరామ్ విద్య ప్రాంగానికి చేసిన సేవలు మరువలే నివని, బావితరాల వారు ఆ సేవలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగా లని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రె టరీ యోగితా రానా ప్రభుదయాలను ప్రత్యేకంగా అభినందిస్తూ పంపిన ప్రశంసా పత్రాన్ని జిల్లా కలెక్టర్లు శుక్రవారం కలెక్టర్లో జరిగిన ఒక కార్యక్ర మంలో అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాశాఖలో మరువలేని సేవలు అందించి ఎంతోమంది విద్యార్థినీ విద్యార్థులను ఉన్నత లగా తీర్చిదిద్ది వారికి సరైన మార్గదర్శకత్వం వహించిన వీరి సేవలను అందరూ స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. అనం తరం రాష్ట్ర విద్యాశాఖ వారు ప్రతినెల రిటైర్ అయ్యేటువంటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు ప్రశంసా పత్రాలు పంపే కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఈ నెలలో పదవీ విరమణ పొందబోతున్న ఏడుగురు ఉపాధ్యాయుని ఉపా ధ్యాయులకు రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ పంపిన ప్రశంసాపత్రాలను అందజే శారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి .నాగలక్ష్మి,, జిల్లా అకా డమిక్ మానిటరింగ్ అధికారి నాగరాజ శేఖర్, సమ్మిళిత విద్యా కోఆర్డినేటర్ సైదులు, ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ నిర్మాణ సమావేశం

- జాతీయ మాల మహానాడు మండల ప్రచార కార్యదర్శి కొంగూరు సత్యనారాయణ



**చర్ల, జనవరి 30:(ప్రజా జ్యోతి ):** చర్ల మండల పరిధిలోని తేగడ వై జంక్షన్ వద్ద ఏర్పాటు చేయనున్న భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహ సన్నాహక సమావేశానికి మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలిరావాలని జాతీయ మాల మహానాడు మండల ప్రచార కార్యదర్శి కొంగూరు సత్యనారా యణ పిలుపునిచ్చారు.శుక్రవారం ఆయన మాట్లాడుతూ జాతీయ మాల మహానాడు జిల్లా కమిటీ సూచనలతో మండల కమిటీ ఆధ్వర్యంలో త్వరలో మండల పరిధిలోని ఆధ్యాత్మిక చరిత్ర కలి గిన తేగడ గ్రామం వై జంక్షన్ వద్ద భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయడానికి నిర్ణయించుకొని ఫిబ్ర వరి 1 ఆదివారం నాడు మధ్యాహ్నం 3:30 గంటలకు మండల కేంద్రంలోని శ్రీని వాస కళ్యాణ మండపంలో మండల మాల మహానాడు నాయకుల, కార్యకర్తల సన్నాహక సమావేశం ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమానికి జిల్లా కమిటీ నాయకులు,డివిజన్ నాయకులు, మండల సీనియర్ నాయకులు విచ్చే స్తున్నారని,సమావేశంలో త్వరలో ఏర్పాటు చేయనున్న అంబేద్కర్ కాంస్య విగ్రహ నిర్మాణానికి సంబంధించిన విధి విధానాలు, భవిష్యత్తు కార్యాచరణ, అంబేద్కర్ విగ్రహవిష్కరణ కమిటీ ఏర్పాటు, ఆహ్వాన కమిటీ ఏర్పాటు తదితర అంశాలపై విస్తృతంగా చర్చించి తుది నిర్ణయాన్ని, కమిటీల ప్రకటనను ఆది వారం ప్రకటించనున్నట్లు వెల్లడించారు.

# ఇసుక స్టాక్ పాయింట్ సీజ్

- సర్పంచ్ సమాచారంతో స్పందించిన రెవెన్యూశాఖ



**బూర్గంపహాడ్, జనవరి 30 (ప్రజా జ్యోతి):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక తాళ్లగొమ్మూ రు గోదావరి ఒడ్డు సమీపంలో ఇ సుక అక్రమారులు నిల్వచేసిన ఇ సుక స్టాక్ పాయింట్ ను తహశీల్దార్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు శుక్రవారం సీజ్ చేశారు. గోదావరి ఒడ్డున తాళ్లగొమ్మూరు ప్రాంతంలో ఇసు క అక్రమ రవాణా చేస్తున్న వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా స్టాక్ పా యింట్ ఏర్పాటు చేయడంతో సర్పంచ్ గుమ్మడి కృష్ణవేణి రెవెన్యూ అధికారు లకు సమాచారం అందించారు. తహశీల్దార్ కేఆర్కే ప్రసాద్ స్పందించి రెవె న్యూ అధికారులను ఆదేశించడంతో ఆర్ ఐ వీర్రాజు, జీపీవో ప్రసాద్, వెంకన్న లు సంఘటనా స్థలానికి చేరుకుని ఇసుక స్టాక్ పాయింట్ ను సీజ్ చేశారు. మహిళా సర్పంచ్ అయినప్పటికీ ధైర్యంగా ఇసుక అక్రమ రవాణాను అడ్డుకు నేందుకు చర్యలు చేపట్టడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# కేసీఆర్‌పై రాజకీయ కక్షసాధింపు ఆపాలి

- కాంగ్రెస్ రాజకీయ ప్రతీకారానికి బీఆర్ఎస్ ఘాటైన సమాధానం
- సిట్ నోటీసులపై మండలపల్లి హైవేపై బీఆర్ఎస్ హోరె త్తిన ఆందోళన
- ప్రజా సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకే కేసీఆర్‌పై నోటీసులు
- బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్



**దమ్మపేట,జనవరి 30,(ప్రజాజ్యోతి):** తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశే ఖర్ రావుపై కాంగ్రెస్ ప్రభుత్వం సాగిస్తున్న రాజకీయ కక్షసాధింపు, అక్రమ కుట్ర లను తీవ్రంగా ఖండిస్తూ దమ్మపేట మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మంద లపల్లి ఎక్స్ రోడ్డు హైవే పై భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రాన్ని సాధించి, పదేళ్ల పాలనలో తెలంగాణను అభివృద్ధి పథంలో నిలిపిన కేసీఆర్‌ను లక్ష్యంగా చేసుకుని రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిట్ విచారణలు, నోటీసుల పేరుతో రాజకీయ ప్రతీకారానికి పాల్పడుతోందని ఆరోపిస్తూ ఈ నిరసన చేపట్టారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆరు గ్యారెంటీలు, 420 దొంగ హామీలతో ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలలుగా పూర్తిగా పాలనను గాలికొదిలేసిందని విమర్శించారు. ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన ప్రభుత్వం, ఎన్నికలు వచ్చిన ప్రతిసారి ప్రజల దృష్టి మళ్లించేందుకు బీఆర్ఎస్ అధినాయకత్వంపై అక్రమ కేసులు బనాయించడం కాంగ్రెస్‌కు అలవాటుగా మారిందని మండిపడ్డారు.14 ఏళ్ల ఉద్యమంతో తెలం గాణ రాష్ట్రాన్ని సాధించి, పదేళ్ల పాలనలో సాగునీరు, తాగునీరు, విద్యుత్, సంక్షేమం, అభివృద్ధి రంగాల్లో చారిత్రాత్మక మార్పులు తీసుకొచ్చిన అచ్చమైన తెలంగాణ వాది కేసీఆర్ అని కొనియాడారు. ఇప్పటికే హరీష్ రావు, కేటీఆర్‌లపై అక్రమ కేసులు పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు సాక్షాత్తు కేసీఆర్‌కు సిట్ నోటీ సులు ఇవ్వడం వెనుక రాజకీయ కక్ష తప్ప మరేమీ లేదని స్పష్టం చేశారు.విచారణ పేరుతో కేసీఆర్ కుటుంబాన్ని వేధించాలని చూస్తే తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఈ రాజకీయ నాటకాలను తెలం గాణ సమాజం గమనిస్తోందని, తగిన సమయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజలే బుద్ధి చెబుతారని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ అక్రమ కేసులు, నోటీసు లను వెనక్కి తీసుకుని ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు, మాజీ సొసైటీ చైర్మన్ రావు జోగేశ్వరావు, మండల ఉపాధ్యక్షుడు గాజుబోయిన యేసు బాబు, యువజన విభాగ నియోజకవర్గ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు, నాయక పోడు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రావుల శ్రీనివాసరావు, సర్పంచులు కొమరం సుశీల, యట్ల రామదాసు, ఉప సర్పంచ్ రామకృష్ణ, మహేష్, మాజీ ఎంపీటీసీ కాసిని శ్రీను, మండల నాయకులు జలగం వాసు, దేవరపల్లి అజయ్, అల్ల జంగం, తుమ్మల లక్ష్మనరావు, చీకటి రామయ్య, అడపా కృష్ణయ్య, సోయం రాజబాబు, అబ్దుల్ జిన్న, పాస్యం ప్రసాద్, కోర్స వెంకటేశ్వరావు, ఎస్సీ సెల్ నాయకులు మద్దెల పుల్లారావు, కార్మిక సంఘం నాయకులు గాజుబోయిన శ్రీనివాసరావు (ఆటో), కొలికపోగు ధర్మ, వార్డు సభ్యులు ఉయ్యాల వెంకటేశ్వరావు, సున్నం నరేంద్ర, వల్లెపు నాగేశ్వరావు, మడిపల్లి పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాల్వంచలో వెంకటేశ్వర హాస్పిటల్ ను తనిఖీ చేసిన డి ఎం అండ్ హెచ్ ఓ

- ఎలాంటి అనుమతులు లేకపోవడంతో హాస్పటల్ ను ఎస్ ఆర్ ఆర్ స్కానింగ్ సెంటర్ను సీజ్ చేసిన డిఎం అండ్ హెచ్ ఓ



**పాల్వంచ జనవరి 30 ప్రజా జ్యోతి:**పాల్వంచలోని స్థానిక కె ఎస్ పి రోడ్ లో ఉన్న ప్రైవేట్ హాస్పిటల్ శ్రీ వెంకటేశ్వర హాస్పిటల్ ను, అదేవిధంగా ఎస్.ఆర్ స్కానింగ్ సెంటర్ ను డిఎం అండ్ హెచ్ ఓ తుకారం రాథోడ్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఆయన తన సిబ్బందితో కలిసి హాస్పిటల్లో రోగులకు చికిత్స చేస్తుండగా అక్కడ సిబ్బందిని, వైద్యులను విచారించగా హాస్పటల్ కు, స్కానింగ్ సెంటర్ కు ఎలాంటి అనుమతు లు లేకపోవడంతో హాస్పటల్ ను, స్కానింగ్ సెంటర్ ను సీజ్ చేశారు, తనిఖీ సమయంలో హాస్పిటల్ నిర్వాహకులు అందుబాటులో లేకపోవడంతో ఆస్పత్రికి సంబంధించిన డాక్యుమెంట్లు అందజేయాలని డిఎంహెచ్ఓ ఆదేశించారు.

## అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా అవగాహన కార్యక్రమం

- రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత - ఇల్లందు డిఎస్పి



**టేకులపల్లి,జనవరి30,ప్రజాజ్యోతి :**అరైవ్ అలైవ్' నినాదం రక్షణాత్మకంగా డ్రైవ్ చేయడానికి అర్థమని ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు అన్నారు.ప్రమాదాల నివారనే లక్ష్యంగా పోలీస్ శాఖ చేపట్టిన ఈ కార్యక్రమం సత్ఫలితాల దిశగా ముందుకు పోతుంది. నైన్త్ మేల్ తండాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో,అరైవ్ అలైవ్ కార్యక్రమం రోడ్డు ప్రమాదాల నివారణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఇల్లందు డిఎస్పి వెంకన్న బాబు హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమం రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా తీసుకున్న ముఖ్యమైన చర్యగా పేర్కొన్నారు. గ్రామస్తులకు, యువతకు అవగాహన కలిగి ఉండాలని ట్రాఫిక్ నిబంధనలు ఉద్యోగులు పాటిస్తూ మరొకరికి ప్రచారం చేస్తూ స్ఫూర్తిగా నిలవాలన్నారు మద్యం సేవించి వాహనం నడపడం,రాంగ్‌సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి వి రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని చెప్పారు.ప్రజా సహకారం రోడ్డు భద్రతలో కీలకమని తెలిపారు. అరైవ్ – అలైవ్ కార్యక్రమాన్ని ప్రతి ఇంటికి, ప్రతి వ్యక్తికి చేరవేసి ప్రమాదరహిత జిల్లాగా నిర్మించేందుకు పోలీసులు కట్టుబడి ఉన్నారని స్పష్టంచేశారు.ప్రతి ఒక్కరూ భద్రతా నియమాలను పాటిస్తే ప్రమాదాలు తగ్గుతాయని వివరించారు.ఈ కార్యక్రమంలో సీఐ బత్తుల సత్యనారాయణ, ఎస్సై అలకుంట రాజేందర్, కానిస్టేబుల్ రవి, భాస్కర్, చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టుల భారీ డంపు స్వాధీనం

- నిత్యవసర వస్తువులు, ఆయుధాలు, కరపత్రాలు స్వాధీనం





**చర్ల, జనవరి 30 (ప్రజా జ్యోతి ):** ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని నారాయణపూర్ జిల్లాలో శుక్రవారం 44వ బెటాలియన్ ఐ టి బీ పీ నక్సలైట్ల వ్యతిరేక ఆపరేషన్ లో భారీ విజయాన్ని సాధించింది.నారాయణపూర్ జిల్లాలోని కుమ్నార్ ప్రాంతంలో 44వ బెటాలియన్ ఇండో–టిబెటన్ బోర్డర్ పోలీస్ లు భారీగా దాచిన నక్సలైట్ల డంప్ ను స్వాధీనం చేసుకుంది . అందిన విశ్వసనీయ నిఘా సమాచారం ఆధారంగా, ఫార్వర్డ్ సి ఓ బి ధోబే నుండి నిర్వహించిన శోధన ఆపరేషన్ సమయంలో నక్సలైట్లు గతంలో దాచి పెట్టిన భారీ డంప్ ను విజయవంతంగా గుర్తించారు. సమాచారం ప్రకారం బస్తర్ ప్రాంతం నుండి 3–4 మంది నక్సలైట్లు కట్కల్ గ్రామంలోని కుమ్నార్ అక్షం ప్రాంతానికి వస్తున్నట్లు సమాచారం అందింది. ఈ సమాచారం మేరకు వెంటనే చర్య తీసుకుని, 44వ బెటాలియన్ ఐ టి బీ పీ యొక్క ఓపీఎస్ బ్రాంచ్ ఈ ప్రాంతంలో ముందుగా ప్లాన్ చేసిన ఏరియా డామినేషన్ పెట్రోల్ ప్లాన్ లో అవసరమైన సవరణలు చేయడం ద్వారా సమగ్ర శోధన ఆపరేషన్ ను నిర్వహించింది. ఆపరేషన్ సమయంలో కుమ్నార్ గ్రామం చుట్టూ ఒక బృందం సమగ్ర శోధన ఆపరేషన్ నిర్వహించగా బి డి డి ఎస్ స్క్వాడ్ తో పాటు సి ఓ బి ధోబే నుండి మరొక అదనపు బృందాన్ని పంపారు. మునార్ గ్రామం సమీపంలో అనుమానిత నక్సల్ డంప్ ను గుర్తించారు. ఆ తర్వాత ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి శోధన శానిటైజేషన్ కార్యకలాపాలు నిర్వహించారు. శోధన సమయంలో, వి హెచ్ ఎఫ్ సెట్ లు, కమ్యూనికేషన్ పరికరాలు, ఎలక్ట్రానిక్ మెటీరియల్, డిటోనేటర్లు, సేఫ్టీ ఫ్యూజ్ లు, నక్సల్ సాహిత్యం, యూనిఫాంలు, మందులు, రోజువారీ వినియోగ వస్తువులు ముఖ్యమైన పత్రాలను నక్సల్ డంప్ నుండి స్వాధీనం చేసుకున్నారు. సుదూర సున్నితమైన భూభాగాన్ని పరిగణనలోకి తీసుకుంటే నిబంధనల ప్రకారం కొన్ని ఉపయోగించలేని వస్తువులను అక్కడికక్కడే నాశనం చేశారు. అవసరమైన అన్ని భద్రతా ప్రమాణాలు బి డి డి ఎస్ క్లియరెన్స్ పాటించిన తర్వాత స్వాధీనం చేసుకున్న వస్తువులను సురక్షితంగా సి ఓ బి కి తీసుకువచ్చారు. ఈ మొత్తం ఆపరేషన్ సమయంలో భద్రతా దళాలకు ఎటువంటి ప్రాణనష్టం , గాయాలు జరగలేదు సైనికులు సురక్షితంగా తిరిగి వచ్చారు. తదుపరి చట్టపరమైన చర్యలను నిర్ధారించడానికి స్వాధీనం చేసుకున్న నక్సలైట్ వస్తువులను నారాయణపూర్ పోలీసులకు అధికారిక స్వాధీనం మెమోతో పాటు అందజేస్తున్నారు అని ఈ ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడటానికి భవిష్యత్తులో ఇంటెన్సివ్ సెర్చ్ ఆపరేషన్లు కొనసాగించాలని ప్రణాళిక చేయబడింది అని అధికారులు అన్నారు .

## విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్







**పాల్వంచ జనవరి 30 ప్రజా జ్యోతి:**విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదగటానికి ఇప్పటి నుంచే కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జిల్లా కలెక్టరేట్లో సోహన్ అకాడమీ ,విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం నిర్వహించిన "మీట్ ద కలెక్టర్" కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా వారి చుట్టూ ఉండే అనేక రకాల సమస్యలకు సాంకేతికత ఆధారంగా పరిష్కారాలు కనుగొనాలని, ఆ పరిష్కారాలు ఆచరణ యోగ్యంగా ఉండి ఎవరైనా స్వల్ప పెట్టుబడితో తయారు చేసుకునే విధంగా ఉండాలని సూచించారు. ఇలా తయారు చేసే క్రమంలోనే శాస్త్రవేత్తలు ఆవిర్భవిస్తారని, వారే దేశ ప్రజల ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపగలుగుతారని పిల్లలకు ఉద్బోధించారు. పిల్లలు తయారు చేసిన వివిధ రకాల రోబోటిక్ ఎగ్జిబిట్లను పరిశీలించి వారికి పలు సూచనలు చేశారు. రైతులు పంటలు పండించడానికి ఎదుర్కొనే సమస్యలు, ఇళ్లలో కోతుల సమస్యలు, దొంగల నుండి ఇంటిని రక్షించుకోవడానికే అవసరమైన వ్యవస్థలు, ఇటువంటి నిత్య జీవిత సమస్యలకు ఆచరణ యోగ్యమైన పరిష్కారాలు కనుగొనాలని పిల్లలకు తెలిపారు. సోహన్ అకాడమీ వారు జిల్లాలోని గుర్తించిన 13 పీఎం శ్రీ పాఠశాలల్లో వర్క్ షాప్ లు నిర్వహించి పిల్లలకు రోబోటిక్స్ పై అవగాహన కల్పించడం నిజంగా అభినందనీయమని అన్నారు. సోహన్ అకాడమీ డైరెక్టర్ సహదేవ్ మాట్లాడుతూ ఇప్పటివరకు 32 జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేశామని, కానీ భద్రాద్రి జిల్లాలో లభించిన ఆదరణ ఏ జిల్లాలోనూ లభించలేదని దీనికి కారణమైన జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి బి.నాగలక్ష్మి మాట్లాడుతూ అటల్ టింకరింగ్ ల్యాబ్ పథకంలో భాగంగా పీఎం శ్రీ పాఠశాలలకు అందించిన పరికరాలను ఎలా వినియోగించాలో ఉపాధ్యాయులకు విద్యార్థులకు కూడా అవగాహన కల్పించిన సోహన్ అకాడమీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రతిభ కనపరచిన పాఠశాలలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి. నాగలక్ష్మి , జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఏ నాగరాజ శేఖర్, సమ్మేళిత విద్యా కోఆర్డినేటర్ ఎస్కే సైదులు, ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్, సోహన్ అకాడమీ ఫౌండర్ డైరెక్టర్ సహదేవ్, మరియు వారి బృందం తో పాటు ఎన్నిక చేసిన 13 పీఎం శ్రీ పాఠశాల నుండి విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గాంధీ వర్ధంతి - గాంధీ సెంటర్ లో ఆర్యవైశ్య సంఘం ఘన నివాళి

**దమ్మపేట,జనవరి.30,(ప్రజాజ్యోతి):**గాంధీ వర్ధంతి సందర్భంగా స్థానిక మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గాంధీజీ సేవలు, త్యాగాలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు మాట్లాడుతూ, గాంధీజీ చూపిన అహింసా మార్గం, సత్యనిష్ఠ నేటి తరానికి శాశ్వత ఆదర్శమని అన్నారు. సమాజంలో శాంతి, సౌహార్దం నెలకొనాలంటే ప్రతి ఒక్కరూ గాంధీజీ సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ నివాళి కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి రాంభద్రం రావు, అత్తులూరి పోసి, కృష్ణ, వినోద్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

- **ఎన్నికల వ్యయ పరిశీలకురాలు లావణ్య**





**పాల్వంచ జనవరి 30 ప్రజా జ్యోతి:** జిల్లాలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికలు పారదర్శక వాతావరణంలో సజావుగా జరిగేలా అన్ని శాఖల అధికారులు పూర్తి బాధ్యతతో తమ విధులను నిర్వర్తించాలని మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకురాలు లావణ్య సూచించారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని స్థానిక ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణపై ఏఈ ఓలు, తహసీల్దార్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు (ఎఫ్ ఎస్ టీ), స్టాటిక్ సర్వైలెన్స్ టీములు (ఎస్ ఎస్ టీ), వీడియో సర్వైలెన్స్ టీములు (వి ఎస్ టీ), వీడియో వ్యూయింగ్ టీములు (వి వీటీ)లతో కలిసి స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందనతో కలిసి ఎన్నికల వ్యయ పరిశీలకురాలు లావణ్య సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు జిల్లాలో ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు – 8, స్టాటిక్ సర్వైలెన్స్ టీములు – 8, వీడియో సర్వైలెన్స్ ,వీడియో వ్యూయింగ్ టీములు, జీఎస్టీ అధికారులు – 8 మంది, అసిస్టెంట్ ఎలక్షన్ ఆఫీసర్లు (ఏఈఓలు) – 10 మందిని నియమించినట్లు తెలిపారు. ఎన్నికల కోడ్ ను కట్టుదిట్టంగా అమలు చేస్తూ, ఎక్కడైనా నిబంధనల ఉల్లంఘన జరిగితే తక్షణమే చర్యలు తీసుకునే విధంగా అన్ని బృందాలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అనంతరంమున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకురాలు లావణ్య మాట్లాడుతూ, అభ్యర్థులు ఓటర్లను ప్రలోభాలకు గురిచేయకుండా కఠిన నియంత్రణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సమయంలో అక్రమ నగదు, మద్యం, బహుమతులు తదితర ప్రలోభకర అంశాల పంపిణీని అడ్డుకునేందుకు ఎఫ్ ఎస్ టీ, ఎస్ ఎస్ టీ బృందాలు నిరంతర పర్యవేక్షణ చేపట్టాల ని తెలిపారు.అభ్యర్థుల ఎన్నికల ఖర్చులు, ప్రచార సామగ్రి, ర్యాలీలు, సభలు, పత్రికా ప్రకటనలు, సోషల్ మీడియా ప్రచారం వంటి అన్ని అంశాలపై సమగ్ర అవగాహనతో పర్యవేక్షణ జరగాలని ఆమె స్పష్టం చేశారు. ప్రతి అభ్యర్థి ఖర్చును ఖచ్చితంగా నమోదు చేసి, ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం ఖర్చుల ఖాతాలను సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.ఎన్నికల విధుల్లో ఉన్న అన్ని బృందాలు ప్రతిరోజూ నిర్వహించిన తనిఖీలు, స్వాధీనాలు, నమోదైన కేసులు తదితర వివరాలతో కూడిన రోజువారీ నివేదికలను తప్పనిసరిగా సమర్పించాలని, చేపట్టిన ప్రతి చర్యను ఖచ్చితంగా నమోదు చేసి స్వాధీనాల వివరాలను అధికారిక రికార్డుల్లో పొందుపరచాలని ఎన్నికల వ్యయ పరిశీలకురాలు లావణ్య ఆదేశించారు.ఎన్నికల నిర్వహణలో ఎటువంటి చిన్న నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె సూచించారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, తహసీల్దార్లు, ఎన్నికల నిర్వహణకు నియమిత వివిధ బృందాల సభ్యులు పాల్గొన్నారు.

## చరిత్రను విచారణలతో కాదు...

# ప్రజల తీర్పుతోనే రాస్తారు



- **బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సతీష్ రెడ్డి**

**పినపాక,జనవరి 30(ప్రజాజ్యోతి):** కేసీఆర్, కేటీఆర్ తో పాటు ఇతర బీఆర్ఎస్ నాయకులకు కు సిట్ నోటీసులు ఇవ్వటాన్ని బీఆర్ఎస్ నాయకులు ఖండించారు. శుక్రవారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో పార్టీ మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిపక్ష నాయకులను చేసేది విచారణ కాదన ఇది ప్రతీకారమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కక్షసాధింపు రాజకీయాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ప్రభుత్వ వైఫల్యాలను దాచిపెట్టేందుకు, పాలనా లోపాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఈ తరహా విచారణలు చేపడుతున్నారని తీవ్రస్థాయిలో విమర్శించారు.విచారణల పేరుతో మాజీ ముఖ్యమంత్రి, నాయకులకు నోటీసులు ఇవ్వడం కక్షసాధింపు రాజకీయాలకు నిదర్శనమని అన్నారు. ఇది న్యాయ ప్రక్రియ కాదని, ప్రతీకార చర్యలేనని వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్ స్థానం పదిలమని, నోటీసులు, బెదిరింపులతో తెలంగాణ చరిత్రను చెరిపివేయలేరని స్పష్టం చేశారు.తెలంగాణ ఉద్యమాన్ని, రాష్ట్ర ఆత్మగౌరవాన్ని అవమానించే ప్రయత్నాలు చేస్తే ప్రజలే తగిన సమాధానం ఇస్తారని హెచ్చరించారు. ఈ రాజకీయ దురుద్దేశ పూరిత చర్యలను భారత రాష్ట్ర సమితి తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు.ప్రజల పక్షాన నిలబడి, ప్రజల గొంతుకగా అన్యాయ పాలనకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తామని వెల్లడించారు. తెలంగాణ చరిత్రను విచారణలతో కాదు, ప్రజల తీర్పుతోనే ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సత్తిబాబు, సీనియర్ నాయకులు భవాని శంకర్, దాట్ల వాసు బాబు, గుమ్మడి గాంధీ, రవి శేఖర్ వర్మ, చింతపండు సత్యం, చెన్నకేశవులు, జహంగీర్, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ముగిసిన నామినేషన్ ల పర్వం

- **భారీ ర్యాలీతో నామినేషన్ దాఖలు చేసిన కాంగ్రెస్ అభ్యర్థులు**





**అశ్వారావుపేట, జనవరి 30, ప్రజాజ్యోతి :** అశ్వారావుపేట మున్సిపాలిటీకి తొలిసారి జరగనున్న మున్సిపల్ ఎన్నికలలో భాగంగా నామినేషన్ ల గడువు ముగిసింది. ఆఖరి రోజు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు నామినేషన్ల దాఖలుకు గడువు ముగియగా మొత్తం 146 నామినేషన్లు దాఖలు అయినట్లు అధికారులు వెల్లడించారు. శనివారం అభ్యర్థుల నామినేషన్ లా పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణకు ఫిబ్రవరి 3 వరకు గడువు విధించారు. కాగా ఫిబ్రవరి 11న మున్సిపాలిటీలో మొత్తం 22 వార్డు లకు పోలింగ్ జరగనుంది. ఫిబ్రవరి 13న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు

**భారీ ర్యాలీ తీసిన కాంగ్రెస్ అభ్యర్థులు ...** నామినేషన్ కు చివరి రోజు కావడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు శాసనసభ్యులు జారే ఆదినారాయణ, జూపల్లి రమేష్ ఆధ్వర్యంలో తమ అనుచరులు, పార్టీ కార్యకర్తలతో కలసి నామినేషన్ దాఖలు చేసేందుకు పట్టణంలో భారీగా ర్యాలీ తీస్తూ నామినేషన్ కేంద్రానికి చేరుకున్నారు.

## పల్లెప్రకృతి వనంలో సమాధి నిర్మాణం



**బూర్గంపహాడ్, జనవరి 30 (ప్రజా జ్యోతి):** పల్లెల్లో పచ్చదనం పెంపొందించడానికి, ప్రజలకు ఆహ్లాదాన్ని పంచడానికి బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన పల్లెప్రకృతివనాలు ఇప్పుడు స్మశానవాటికలుగా మారుతున్నాయి. తాజాగా మండల పరిధిలోని తాళ్లగొమ్మూరు పంచాయతీ పల్లెప్రకృతివనంలో చనిపోయిన వ్యక్తిని దహన సంస్కారాలు చేసి అక్కడే అక్రమంగా సమాధి నిర్మాణం చేపట్టిన సంఘటన శుక్రవారం వెలుగులోకి వచ్చింది. సారపాక ముత్యాలమ్మపేటకు చెందిన ఓ మహిళ మృతిచెందగా ఆమెను తాళ్లగొమ్మూరు పంచాయతీ పల్లెప్రకృతి వనంలో దహనం చేసి అక్కడే ఆ మహిళ కుటుంబ సభ్యులు సమాధిని సైతం అక్రమంగా నిర్మించారు. ఈ తంతు పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ కి శుక్రవారం తెలియడంతో హుటాహుటీన పల్లెప్రకృతివనం వద్దకు చేరుకుని అక్రమంగా నిర్మించిన సమాధిని పరిశీలించారు. ఈ సమాధి నిర్మాణానికి సంబంధించి ఎంపీడీవో, తహశీల్దార్, ఎస్సైలకు ఫిర్యాదు చేస్తామని తక్షణమే ఈ సమాధి తొలగిస్తామని వివరణ ఇచ్చారు.




భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కార్పొరేషన్, మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ ప్రక్రియ శుక్రవారంతో పూర్తయ్యింది. జిల్లా పరిధిలో జరుగుతున్న ఒక మున్సిపల్ కార్పొరేషన్, రెండు మున్సిపాలిటీలకు గాను మొత్తం 1,215 నామినేషన్లు దాఖలయ్యాయి. కాంగ్రెస్స్ - సిపిఐ పొత్తుల లెక్కలు తేలకపోవడంతో నామినేషన్ల సంఖ్య ఎక్కువగా పెరిగింది. మూడు రోజుల పాటు కొనసాగిన నామినేషన్ దశ ముగియడంతో ఎన్నికల ప్రక్రియ ఇప్పుడు కీలకమైన పరిశీలన ఉపసంహరణ దశలోకి ప్రవేశించింది. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం జనవరి 28 నుంచి 30 వరకు నామినేషన్ దాఖలు ప్రక్రియ కొనసాగింది. ఈ మూడు రోజుల వ్యవధిలో రాజకీయ పార్టీల అభ్యర్థులతో పాటు స్వతంత్ర అభ్యర్థులు పెద్ద సంఖ్యలో పత్రాలు సమర్పించారు. జనవరి 30 సాయంత్రంతో నామినేషన్ల స్వీకరణ ముగియగా, చివరి రోజున నామినేషన్ కేంద్రాల వద్ద అభ్యర్థులు, పార్టీ శ్రేణులతో భారీ రద్దీ నెలకొంది.

● భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి

# 1,215 నామినేషన్లు..

## కొత్తగూడెం - 750 | ఇల్లందు -319 | అశ్వరావుపేట - 146

**● ఒక కార్పొరేషన్, రెండు మున్సిపాలిటిలలో 1215 నామినేషన్లు ● కొత్తగూడెం కార్పొరేషన్ లో 750 ● ఇల్లందు 319, అశ్వరావుపేటలో 146 ● పొత్తుల లెక్కలు తేలకపోవడంతో పెరిగిన సంఖ్య ● నేడు దరఖాస్తుల పరిశీలన ● జనవరి 3 ఉపసంహరణకు చివరి తేదీ ● నామినేషన్ల తర్వాత బుజ్జగింపులు ముమ్మరం**

భారీ సంఖ్యలో నామినేషన్లు రావడంతో జిల్లాలో దాదాపు ప్రతి వార్డు, డివిజన్ లో పోటీ తీవ్రంగా ఉండే అవకాశాలు కనిపిస్తున్నాయి.

### ››› ఈరోజు పరిశీలన..

నామినేషన్లు పూర్తైన నేపథ్యంలో జనవరి 31న నామినేషన్ల పరిశీలన (స్క్రూటినీ) చేపడుతున్నారు. అభ్యర్థుల అర్హతలు, దాఖలు చేసిన పత్రాలు, నిబంధనల అనుసరణను ఎన్నికల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించనున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న నామినేషన్లు ఈ దశలోనే తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉంది.

### ››› ఇక బుజ్జగింపుల దశ..

పరిశీలన అనంతరం ఫిబ్రవరి 3 వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంది. అయుతే ఈ దశలోనే ప్రధాన రాజకీయ పార్టీల్లో బుజ్జగింపులు, రాజీలు, అంతర్గత ఒప్పందాలు ముమ్మరంగా సాగనున్నాయి. ఒకే పార్టీ నుంచి లేదా అనుబంధ వర్గాల నుంచి పోటీలో ఉన్న అభ్యర్థులను విత్ డ్రా చేయించేందుకు నాయకత్వం ప్రయత్నాలు ప్రారంభించినట్లు సమాచారం. ఉపసంహరణ పూర్తయ్యాక తుది అభ్యర్థుల జాబితా విడుదల చేసి, ఎన్నికల గుర్తుల కేటాయింపు జరగనుంది. గుర్తులు కేటాయింపుతోనే ఎన్నికల ప్రచారం అధికారికంగా ప్రారంభమవుతుంది. మొత్తంగా, నామినేషన్ ప్రక్రియ ముగియడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మున్సిపల్ ఎన్నికలు ఇప్పుడు పరిశీలన – బుజ్జగింపులు – ఉపసంహరణ అనే కీలక దశలోకి అడుగుపెట్టాయి.

### ››› సీపీఐ - కాంగ్రెస్ పొత్తు తేలక పోవడంతో..

ఇదిలా ఉండగా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీపీఐ – కాంగ్రెస్ పొత్తు కుదరబోతోందన్న ప్రచారం ముందుగానే జోరుగా సాగడంతో నామినేషన్ దశలో గందరగోళం నెలకొంది. ఇప్పటివరకు ఈ రెండు పార్టీల మధ్య అధికారికంగా పొత్తు ఖరారు కాకపోవడంతో, ఎవరు ఏ పార్టీ తరపున బరిలో నిలవాలి అన్న విషయంలో స్పష్టత లేకపోయింది. ఫలితంగా కాంగ్రెస్, సీపీఐకి చెందిన కొందరు అభ్యర్థులు నేరుగా తమ తమ పార్టీ పేర్లపై నామినేషన్లు దాఖలు చేశారు. ఇప్పుడు పొత్తు ఖరారైతే, అదనంగా నామినేషన్లు వేసిన అభ్యర్థులను విత్ డ్రా చేయించాల్సిన పరిస్థితి తప్పదని రాజకీయ వర్గాలు అంటున్నాయి. అయితే నామినేషన్ దాఖలు చేసి ఖర్చులు పెట్టిన అభ్యర్థులు సులభంగా తప్పుకునే పరిస్థితి లేదన్న చర్చ కూడా వినిపిస్తోంది. విత్ డ్రాకు బదులుగా భవిష్యత్ లో అవకాశం, రాజకీయ భరోసా లేదా ఏదైనా హామీ కోరే అవకాశం ఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. దీంతో ఎవరి నామినేషన్ కొనసాగించాలి, ఎవరి దాన్ని ఉపసంహరించాలి అన్న అంశం పార్టీ అధిష్టానాలకు పెద్ద సవాల్ గా మారిందని, పొత్తుల నేపథ్యంలో ఈ ప్రక్రియ మరింత సంక్లిష్టంగా మారే అవకాశముందని జిల్లా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి

### నామినేషన్ల లెక్కలు..

**కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్**
– మొత్తం 60 డివిజన్లు
– దాఖలైన నామినేషన్లు: 750

**ఇల్లందు మున్సిపాలిటీ**
– మొత్తం 24 వార్డులు
– దాఖలైన నామినేషన్లు: 319

**అశ్వరావుపేట మున్సిపాలిటీ**
– మొత్తం 22 వార్డులు
– దాఖలైన నామినేషన్లు: 146













# అభివృద్ధి బాధ్యత నాది..

# గెలిపించే బాధ్యత మీది

- బీసీలకు పెద్ద పీఠ వేసిన పార్టీ కాంగ్రెస్
- ఇల్లందులో కాంగ్రెస్ భారీ ర్యాలీ

**ఇల్లందు, జనవరి 30, ప్రజాజ్యోతి:** ఇల్లందు మున్సిపాలిటీ అభివృద్ధి బాధ్యత నాదని, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించే బాధ్యత మీదని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో భాగం గా కాంగ్రెస్ శ్రేణులు భారీ ర్యాలీగా తరలి వెళ్లారు. స్థానిక గోవింద్ సెంటర్ లో జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు పెద్ద పీఠ వేసిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ మహిళ సాధికారిత దృష్ట్యా మున్సిపాలిటిలో మహిళ సోదరి మణులను ప్రాధాన్యత ఇస్తూ పోటిలో ముందు వరుసలో నిలిపామని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుల మాటలు నమ్మి మున్సిపాలిటి ప్రజానికం మోసపోవద్దని కోరారు. బిఆర్ఎస్ పార్టీ వారికి ఓటు వేసే ఈ ప్రాంత అభివృద్ధి శూన్యమని, ప్రజలు అలోచించి వారిని చిత్తు చిత్తుగా ఓడించాలన్నారు. అభివృద్ధికి నిధులు తెచ్చేది నినేనని, ఇచ్చేది మన ప్రభుత్వమేనని పేర్కొన్నారు. అభ్యర్థులను కాదని, కాంగ్రెస్ పార్టీని చూసి గెలుపించాలని కోరారు. రాష్ట్ర ప్రజలకు ఉచిత విద్యుత్, ఉచిత బస్సు, సన్న బియ్యం, మహిళ స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని ఋణాలు, ఇందిరమ్మ ఇళ్ళతో పాటు మరెన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. అదేవిదంగా ఏప్రిల్ నెలలో మరోమారు ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని పేర్కొన్నారు. రాష్ట్రంలో అర్హులందరికి సంక్షేమ పథకాలు అమలు చేస్తామని గుర్తు చేశారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ నుండి కొండపల్లి గణేష్, సతీమణి, మాజీ కౌన్సిలర్ కొండపల్లి సరిత కాంగ్రెస్ పార్టీలో చేరిక కండువా కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్లు దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, యదళ్లపల్లి అనసూయ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ డానియల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పులిగళ్ల మాధవరావు, ఐఎన్టీయుసి ఇల్లందు ఏరియా ఉపాధ్యక్షుడు జె వెంకటేశ్వర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, సర్పంచులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





